


షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## అప్పుల కుప్పగా తెలంగాణ

పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్

తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు

విభజన నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉందన్న నిర్మలా సీతారామన్

ఆ తర్వాత అప్పుల్లో కూరుకుపోయిందన్న కేంద్ర ఆర్థిక మంత్రి

బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరగలేదని స్పష్టీకరణ

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపదు




3

*తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం .. ఇప్పుడు అప్పుల కుప్పగా మార్చారు' తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉందని, ఆ తర్వాత అప్పుల్లో కూరుకుపోయిందని తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపదని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని విపక్షాలు చేస్తున్న విమర్శలపై ఆమె స్పందించారు.*






## అలా చేస్తే ఊరుకునేది లేదు

- బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్
- మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం
- ఈ విషయం తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ మూర్ఖత్వం
- బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి రేవంత్ ప్రభుత్వానికి లేదని తేటతెల్లమైంది
- కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత అన్యాయం చేస్తోంది
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడం తథ్యం

కరీంనగర్

సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్పిస్తే ఆమోదించే ప్రసక్తే లేదని చెప్పారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ మూర్ఖత్వమని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి రేవంత్ ప్రభుత్వానికి లేదని - మిగతా3లో

## భవిష్యత్తు ఇక ఏఐదే

- భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే
- హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయి..
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు
- హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణం
- తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుంది
- ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుంది
- తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు




హైదరాబాద్

మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్ల పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత - మిగతా3లో

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

- రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ
- ఇటీవల సీఎం పదవికి బీరెన్‌సింగ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.
- మణిపూర్ అల్లర్లు రెండు జాతుల మధ్య రేగిన వైరం..



- యావత్ ప్రపంచం దృష్టి నిలిపేలా హింసకు మూల కారణమైన కుకీ, మైతేయ్ తెగల మధ్య వైరం

## పింక్ బుక్‌లో రాస్తున్నాం.. ఇంతకింత చెల్లిస్తాం



- రైతు డిక్లరేషన్ పై నిలదీస్తారని రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారు
- లెక్కలు ఎలా రాయాలో మాకూ తెలుసు.. మీ లెక్కలు తీస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది
- పోస్టు చేసిన మరుసటి నాడే ఇంటికి పోలీసులు వచ్చి వేధిస్తున్నారు

జనగామ

పింక్ బుక్‌లో అన్ని రాసుకుంటున్నాం.. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంతకింత చెల్లిస్తామంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. లెక్కలు ఎలా రాయాలో మాకూ తెలుసు.. మీ లెక్కలు తీస్తాం.. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రైతు డిక్లరేషన్‌పై నిలదీస్తారని రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో చిన్న విమర్శ చేసినా సీఎం రేవంత్ భయపడుతున్నారు. పోస్టు చేసిన మరుసటి నాడే ఇంటికి పోలీసులు వచ్చి వేధిస్తున్నారు. - మిగతా3లో



## సరిహద్దుల్లో మరోసారి రెచ్చిపోయిన పాక్ సైన్యం

- తగిన శాస్తి చేసిన భారత్..
- ఎల్ ఓసి వద్ద బుధవారం సాయంత్రం పాకిస్తాన్ సైన్యం కాల్పుల విరమణ ఉల్లంఘన
- రౌండ్లు కాల్పులు జరుపుతూ కవ్వింపు చర్యలకు పాల్పడటంతో.. అందుకు ధీటుగా బదులిచ్చిన భారత బలగాలు
- మన దేశ సైన్యం శత్రువుల కాల్పులను సమర్థంగా తిప్పికొట్టంతో కాల్పులు ఆపిన దాయాది సైన్యం

## మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

# భేటి బచావో భేటి పడావో పై పిల్లలకు అవగాహన






**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 13 :** ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుంటూ దేశ ప్రగతికి రథ చక్రాలు గా మారాలని వారి అభివృద్ధి తో పాటు సమాజ అభివృద్ధికి పాటు పడాలని, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని అన్నారు .పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మెట్ పల్లి జడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా పిల్లలకు మానసిక ఆరోగ్యం మరియు ప్రేరణ అంశాల పైన అవగాహన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా నేషన్ కో ఆర్డినేటర్ అశ్విని చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ మానస మహిళా సాధికారత బృందం జెండర్ స్పెషలిస్ట్ గౌతమి మెట్ పల్లి హెచ్ ఎమ్, రఘుపతి రావు లు మాట్లాడుతూ నేటి తరం విద్యార్థిని విద్యార్థులు మొబైల్ ఫోన్ , ప్రేమ లకు ఆకర్షితులై ఆడపిల్లలకు సేఫ్ టచ్ గురించి చెబుతూ వారి విద్య అభివృద్ధికి తోడ్పడే విధంగా, చదువుని కొనసాగించాలని తెలియజేశారు బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టం గురించి బాలల హక్కుల గురించి వివరించారు .ఈ కార్యక్రమంలో మెట్ పల్లి జడ్పిహెచ్ఎస్ (బాలికల) ప్రధానోపాధ్యాయులు రఘుపతి రావు మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ మానస మహిళా సాధికారత కేంద్రం టెండర్ స్పెషలిస్ట్ గౌతమి ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు

## భారతదేశ ఉపాధి రంగంలో

# గణనీయమైన పరివర్తన చోటు చేసుకుంటుంది








**మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ నుండి వికసిత్ భారత్ వైపు...**

**స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో స్వదేశీ జాగరణ్ మంచ్ కృషి ప్రశంసనీయం...**

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 13:** దేశ ఉపాధి రంగంలో గణనీయమైన పరివర్తన చోటు చేసుకుంటుందని, భారత ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్స్ పథకాల ద్వారా ఉపాధి రేటు గణనీయంగా పెరిగిందని దేశాన్ని , పౌరులను అన్ని విధాలుగా స్వతంత్రంగా, స్వాలంబనగా మార్చడమే లక్ష్యంగా నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ దిశలో స్వదేశీ జాగరణ్ మంచ్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రజ్ఞా భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సమాలోచన రాష్ట్ర కన్వీనర్, ప్రజ్ఞా ప్రవాహ కేంద్రీయ కార్య సమితి సభ్యులు మామిడి గిరిధర్ అన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాం లో భాగంగా గురువారం రోజున కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో డిగ్రీ, పీజీ విద్యార్థులకు స్వదేశీ, గ్లోబలైజేషన్ అంశాలపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చడానికి ప్రారంభించిన మేకిన్ ఇండియా లాంటి కార్యక్రమం స్వావలంబి వైపు భారత్ ను ముందుకు తీసుకెళ్లడంలో, వికసిత్ భారత్ యొక్క దృక్పథాన్ని నెరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మూడు దశాబ్దాలుగా స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో స్వదేశీ జాగరణ మంచ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. మార్కెటింగ్ ప్రొఫెషనల్, మీడియా స్ట్రాటజిస్ట్ సురేష్ కొచ్చిటిల్, నేషనల్ లిస్ట్ హబ్ సీఈవో అవునూరి సాయి కృష్ణ లు మాట్లాడుతూ పెట్టుబడి , ఆవిష్కరణ, వ్యవస్థాపకతకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా దేశీయ తయారీని రంగాన్ని గణనీయంగా పెంచుకోవచ్చన్నారు . ఆ దిశగా నేటి ప్రభుత్వం ముఖ్యమైన కీలక రంగాలపై దృష్టి సారించిందని, తయారీ రంగాన్ని ప్రోత్సహించడం, ఉపాధిని సృష్టించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం లాంటి విధానాలతో ముందుకు కొనసాగుతూ , భారతదేశం యొక్క ప్రపంచ పోటీ తత్వాన్ని పెంచడం లక్ష్యంగా ప్రయాణాన్ని కొనసాగిస్తుందన్నారు. స్వయం సమృద్ధి, దిగుమతుల తగ్గింపు, దేశీయ ఉత్పత్తి వృద్ధికి ప్రాధాన్యమిస్తూ ఆత్మ నిర్భర్ భారత్ అవకాశాల అంతరంగాన్ని సృష్టిస్తుందన్నారు. కరీంనగర్ డైరీ చైర్మన్, స్వదేశీ మేళా కన్వీనర్ చెల్మెడ రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మేళా స్థానిక పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో , చేతితో తయారు చేసిన అద్భుతమైన వస్తువులు మొదలుకొని, తాజా సాంకేతిక ఆవిష్కరణల వరకు. విస్తృతమైన స్వదేశీ ఉత్పత్తులను మేళాలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. సెమినార్ సభ అధ్యక్షులు , రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా సంఘ చాలక్ సి. ఎ. నిరంజనాచారి, వి హెచ్ పి ప్రాంత టోలి సభ్యులు ఊట్కూరి రాధాకృష్ణా రెడ్డి మాట్లాడారు. మధ్యాహ్నం జరిగిన మెడికల్, ఫార్మసి, నర్సింగ్ విద్యార్థుల సెమినార్ కార్యక్రమానికి అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు మామిడి గిరిధర్ హాజరై మాట్లాడారు. భారతదేశ వైద్య వృత్తి గొప్పదనాన్ని వివరించారు. అనుసరించాల్సిన విధానాలను, సూచనలను విద్యార్థులకు తెలియజేశారు. సాయంత్రం వేళ ప్రోగ్రాంలో భాగంగా ప్రముఖ వైద్యులచే సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ మానస ఆధ్వర్యంలో చేపట్టారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు తగిన ప్రాధాన్యం-నీలం పద్మ




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 13:** కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు తగిన ప్రాధాన్యం కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఇందిరా కాంగ్రెస్ భవన్ లో గురువారం జిల్లా మహిళా కాంగ్రెస్ రివ్యూ సమావేశాన్ని నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆదేశాలతో రివ్యూ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. మహిళా కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి మహిళ ప్రతిష్టాత్మకంగా సభ్యత్వాలను చేయించాలని సభ్యత్వాల ప్రకారం జిల్లా బ్లాక్ మండల మున్సిపాలిటీ కార్యవర్గాన్ని నియమించుకోవడం జరుగుతుందని ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేసుకున్న వారికి మాత్రమే పదవులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలో మొగిలి సునీతా రావు ఆధ్వర్యంలో 90 వేల సభ్యత్వాలు చేయడం జరిగిందని సునీత రావు పెట్టుకున్న లక్ష టార్గెట్ ను పూర్తి చేస్తామని పద్మ ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు పథకాలను ప్రతి గ్రామంలో గడప గడపకు ప్రతి ఒక్కరికి చేరే విధంగా సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి లక్ష్మి భాయ్ బ్లాక్ అధ్యక్షురాలు అంజమ్మ మండల అధ్యక్షురాలు రేణుక సబిత పాము అనిత స్వాతి వనజ లతా రేణుక కవిత మాధవి జ్యోతి శ్రీలత కవిత ఏ జ్యోతి శిరీష భానుమతి రేణుక రమ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పేట లో

# ఈజిఎస్ పనుల పై సామాజిక తనిఖీలు




**ఉద్యోగుల కు జరిమానాలు రికవరీ లు**

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 13:** ఎల్లారెడ్డి పేట మండలంలోని 24 గ్రామాల్లో 15 వ విడత మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి సమక్షంలో నిర్వహించిన సామాజిక తనిఖీల్లో 2023 సంవత్సరం ఏప్రిల్ 1 నుండి ఈ 2024 సంవత్సరం మార్చి 31 వరకు ఈ జి ఎస్ ద్వారా చేసిన723 పనులకు గాను 7 కోట్ల 62 లక్షల 33 వేల 2 వందల రూపాయల చెల్లింపులు చేసినట్లు మండల అభివృద్ధి అధికారి సత్తయ్య తెలిపారు. ఇందులో 6 కోట్ల 59 లక్షల 48 వేల 137 రూపాయలను వేతనాలకు 1 కోటి 2 లక్షల 85 వేల 63 రూపాయలు మెటీరియల్ కు ఖర్చు చేసినట్లు తెలిపారు. సామాజిక తనిఖీల్లో ఉద్యోగుల ద్వారా17,844 రూపాయలు రికవరీ చేసినట్లు 18 వేల రూపాయల జరిమానాలు విధించినట్లు ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డి ఆర్ డి వో శేషాద్రి తో పాటు ఏం పి డి వో,సత్తయ్య తో పాటు ఏ వి వో రామారావు, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈ ఈ శ్రీనివాస్,క్వాలిటీ కంట్రోల్ అధికారి నవీన్,ఈజిఎస్ ఏ పి ఓ కొమురయ్య,పంచాయతీ రాజ్ జే ఈ,ఈ జి ఎస్ అంబుడ్స్ మెన్ రాకేష్, ఏ వి వో అరుణ్ కుమార్,ఈ జి ఎస్ టి ఎ లు,పంచాయతీ కార్యదర్శులు,కంప్యూటర్ ఆపరేటర్లు,ఫీల్డ్ అసిస్టెంట్ లు,ఆడిటర్ సొహెల్,ఎస్ ఆర్ పి రమేష్ ,డి ఆర్ పీ లు,వి ఎస్ ఎ లు పాల్గొన్నారు

## పెబ్బేరు మోడల్ స్కూల్ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ




**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 13:** పెబ్బేరు తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు గురువారం రాష్ట్రీయ బాల స్వస్తియ వైద్యులు శ్వేతా, సునీల్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెబ్బేరు, శ్రీరంగాపూరం ఉమ్మడి మండలాల్లోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, కంటి సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి మొదటి విడత గా 55 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు

## దొంగతనం కేసులో కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న నిందితుడి అరెస్టు




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి ఫిబ్రవరి 13:** మెట్ పల్లి సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో పలు దొంగతనాల కేసుల్లో నిందితుడైన బానోత్ శేషు ను ఈరోజు అరెస్టు చేశారు. నిందితుడు కొంతకాలంగా కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతుండగా, అతనిపై గౌరవ న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఈ విషయంలో నిందితుడిని పట్టుకోవడం కోసం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మరియు మెట్ పల్లి డిఎస్పి ఎ రాములు లు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితుడు బీదర్ ప్రాంతంలో ఉన్నట్లు సమాచారం అందడంతో, మెట్ పల్లి ఎస్సై-2 రాజు నాయక్, హెడ్ కానిస్టేబుల్ అశోక్, కానిస్టేబుల్ రమణ, జలంధర్ లతో కూడిన ప్రత్యేక బృందాన్ని అక్కడికి పంపి అతడిని అరెస్టు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకొని కోర్టులో హాజరు పరచడానికి కృషి చేసిన మెట్ పల్లి సిఐ ఏ. నిరంజన్ రెడ్డి, మెట్ పల్లి ఎస్సై -1, పి. కిరణ్ కుమార్, ఇబ్రహింపట్నం ఎస్సై ఏ. అనిల్, మల్లాపూర్ ఎస్సై కే. రాజు మెట్ పల్లి ఎస్సై-2 రాజు నాయక్ లను సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మెట్ పల్లి డిఎస్పి ఏ రాములు ప్రత్యేకంగా అభినందించారు.

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద పరికించి చెరువును కూడా పరిరక్షంచండి

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 13:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె పి వివేకానంద నిజాంపేట్ పరిధిలోని తుర్క చెరువు, శ్రీరామ్ కుంట చెరువులను సందర్శించి ఆ చెరువులను కాపాడాలని అధికారులను,స్థానిక నాయకులను కోరడాన్ని సిపిఐ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియచేస్తున్నామని అదే విదంగా నియోజకవర్గం పరిధిలోని ఇతర చెరువులను కుడా కాపాడాలని అధికారులను ఆదేశించాలని కోరారు.

ముక్యంగా జగద్గిరిగుట్ట, గాజుల రామారం పరిధిలో 65 ఎకరాలు విస్తరించిన పరికించి చెరువు గత బిఆర్ఎస్ హయాంలో సగం కబ్జా కాగా నేడు మిగిలి ఉన్న సగం కూడా కబ్జాకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యేగా పరికించి చెరువును కూడా రక్షించే బాధ్యత మీ పై ఉందని వెంటనే పరికించి చెరువును సందర్శించి పరిరక్షించడానికి పని చెయ్యాలని షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు . హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరికించి చెరువును సందర్శించి అనంతరం స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కూడా కబ్జాలను ఆపుతామని,చెరువును కాపాడుతామని,కబ్జాదారులను శిక్షిస్తామని చెప్పినప్పటికి కబ్జాదారులు ఎలాంటి భయం లేకుండా పట్టపగలే కబ్జా చేస్తున్నారని,ఆ ఫోటోలను హైడ్రా అధికారులకు పంపినప్పటికి ఎలాంటి చర్య తీసుకోకపోవడం అన్యాయమని,చెరువును కాపాడుకోవడానికి సిపిఐ పార్టీ తరపున నిత్యం పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్,సిపిఐ కార్యవర్గ సభ్యులు స్వామి, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్ ,సిపిఐ నాయకులు జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో రాగోజిపేట మాజీ ఎంపిటిసి మృతి



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 13:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ భీమారం మండలం రాగోజిపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ అవ పాలవ్వ అనారోగ్యం తో బుధవారం రాత్రి మృతి చెందారు . గతంలో పాలవ్వ రాగోజీపేట ఒడ్యాడ్ రెండు గ్రామాలకు ఎంపీటీసీ గా పని చేసారని గ్రామస్థులు తెలియజేశారు

## అక్రమంగా ఇసుక నిల్వలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు

**45 చోట్ల అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులు సీజ్**

**జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 13:** పెబ్బేరు మండలంలో 45 చోట్ల అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు గురువారం సాయంత్రం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక నిల్వలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురువారం పెబ్బేరు మండల పరిధిలోని రాంపురం గ్రామ పరిధిలో 4-5 చోట్ల అక్రమంగా డంపు చేసిన దాదాపు 400 ట్రాక్టర్ల ఇసుకను ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ లక్ష్మితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేసి గుర్తించామని తెలిపారు. అక్రమ ఇసుక నిల్వలు ఉన్నాయని తెలిసిన సమాచారం మేరకు తనిఖీల కోసం వెళ్ళగా డంపులను గుర్తించి వెంటనే సీజ్ చేయాలని, అక్రమంగా నిల్వ చేసి అమ్ముకుంటున్న వారిని గుర్తించి కేసులు పెట్టాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ ఓనర్లు పైనా కేసులు నమోదు చేయాలని ఆర్డీవో కు సూచించారు.

**మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న తహసీల్దార్**

పెబ్బేరు మండలంలోని శాఖా పూర్ (వై) రీచ్ కు వెళ్లాల్సిన రెండు ట్రాక్టర్లు రాంపూర్ రీచ్ కు వెళ్లి ఇసుకను తీసుకొస్తుండటంతో పెబ్బేరు తహసీల్దార్ లక్ష్మి పట్టుకున్నారు. అదేవిధంగా రాంపూర్ రీచ్ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మరో ట్రాక్టర్ ను ఆమె పట్టుకున్నారు. వాటిని పెబ్బేరు తహసీల్దారు కార్యాలయానికి తరలించి వారి పరిధిలో ఉంచారు.

## గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం.. ఎస్సీ ఎస్టీ కాలనీ ల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 13:** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని,గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ కాలనీ ల బలోపేతానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం ఆయన పెబ్బేరు, శ్రీ రంగాపూరం మండలాల్లోని వివిధ ప్రాంతాలు పర్యటించి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా విడుదల అయిన సీసీ రోడ్డు నిర్మాణాలకు భూమి పూజలు చేసి పనులను ప్రారంభించారు. ముందుగా శ్రీరంగాపురం మండలంలోని కంబాళాపూర్ లో రెండుచోట్ల, శ్రీ రంగాపురం,వెంకటాపూర్, జానంపేట గ్రామాల్లో సీసీ రోడ్లు, పీహెచ్ సీ,నాగరాల 1వ వార్డులో వాటర్ ట్యాంక్ శంకు స్థాపనలు, భూమి పూజలు చేశారు. పెబ్బేరు మండలం కంచి రావు పల్లి బీటీ, సీసీ రోడ్లు, రంగాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, బీటీ,సీసీ రోడ్లు,సూగురు బునియాదిపూర్ జనుంపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు, బూడిద పాడు,ఈర్ల దిన్నె గ్రామాల్లో అంగన్వాడీ భవనం, సీసీ రోడ్లు, అయ్యవారి పల్లిలో హైమాస్ లైట్స్,సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు, భూమి పూజలు చేశారు. అన్ని గ్రామాల్లో కల్యాణ లక్ష్మి, సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల సర్వతో ముఖాభివృద్దే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని గ్రామాల్లో ఇళ్లు లేని నిరుపేద లందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని,ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం బేస్మెంట్ లెవెల్ లో ఉన్న ఫొటోలను ఆన్ లైన్లో అప్లోడ్ చేసిన నాలుగు, ఐదు రోజుల్లో రూ.లక్ష నిధులు వారి వారి ఖాతాల్లో జమ అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ ఛైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,నాయకులు బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, రంగాపురం బి.రాంచంద్రా రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,వెంకటేష్ సాగర్, యుగంధర్ రెడ్డి,రంజిత్ కుమార్, శ్రీహరి రాజు బీరం రాజశేఖర్ రెడ్డి,వెంకటయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,మార్కెట్ డైరెక్టర్ పెద్దింటి రామకోటి,కావలి చిన్నోడు,బాపనపల్లి రమేష్, కటికల ఎల్ల స్వామి, సాయిరెడ్డి,గొడుగు పెద్ద ఎల్లస్వామి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ఇరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పేట జర్నలిస్టులను సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 13:** ఎల్లారెడ్డి పేట మండల జర్నలిస్టులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు.

ఇటీవల మండలంలోని అందరు జర్నలిస్టులు ఐక్యంగా నూతన ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసుకొని తమ ఐక్యతను చాటుకున్నారని నూతనంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు కావడాన్ని హర్షించిన కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు తమ పార్టీ కార్యాలయంలో అందుబాటులో వున్న జర్నలిస్టులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో బొప్పాపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేరా గౌస్ లు, ఏ ఎం సి వైస్ ప్రెసిడెంట్ గుండాటి రాంరెడ్డి, డైరెక్టర్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జిల్లా కిసాన్ సెల్ నాయకుడు మర్రి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశ ఉపాధి రంగంలో గణనీయమైన పరివర్తన చోటు చేసుకుంటుంది

**- మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ నుండి వికసిత్ భారత్ వైపు...**

**- స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో స్వదేశీ జాగరణ్ మంచ్ కృషి ప్రశంసనీయం...**




**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 13:** దేశ ఉపాధి రంగంలో గణనీయమైన పరివర్తన చోటు చేసుకుంటుందని, భారత ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్స్ పథకాల ద్వారా ఉపాధి రేటు గణనీయంగా పెరిగిందని దేశాన్ని , పౌరులను అన్ని విధాలుగా స్వతంత్రంగా, స్వాలంబనగా మార్చడమే లక్ష్యంగా నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ దిశలో స్వదేశీ జాగరణ్ మంచ్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రజ్ఞా భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సమాలోచన రాష్ట్ర కన్వీనర్, ప్రజ్ఞా ప్రవాహ కేంద్రీయ కార్య సమితి సభ్యులు మామిడి గిరిధర్ అన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాం లో భాగంగా గురువారం రోజున కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో డిగ్రీ, పీజీ విద్యార్థులకు స్వదేశీ, గ్లోబలైజేషన్ అంశాలపై సెమినార్ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చడానికి ప్రారంభించిన మేకిన్ ఇండియా లాంటి కార్యక్రమం స్వావలంబి వైపు భారత్ ను ముందుకు తీసుకెళ్లడంలో, వికసిత్ భారత్ యొక్క దృక్పథాన్ని నెరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మూడు దశాబ్దాలుగా స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో స్వదేశీ జాగరణ మంచ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. మార్కెటింగ్ ప్రొఫెషనల్, మీడియా స్ట్రాటజిస్ట్ సురేష్ కొచ్చిటిల్, నేషనల్ లిస్ట్ హబ్ సీఈవో అవునూరి సాయి కృష్ణ లు మాట్లాడుతూ పెట్టుబడి , ఆవిష్కరణ, వ్యవస్థాపకతకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా దేశీయ తయారీని రంగాన్ని గణనీయంగా పెంచుకోవచ్చన్నారు . ఆ దిశగా నేటి ప్రభుత్వం ముఖ్యమైన కీలక రంగాలపై దృష్టి సారించిందని, తయారీ రంగాన్ని ప్రోత్సహించడం, ఉపాధిని సృష్టించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం లాంటి విధానాలతో ముందుకు కొనసాగుతూ , భారతదేశం యొక్క ప్రపంచ పోటీ తత్వాన్ని పెంచడం లక్ష్యంగా ప్రయాణాన్ని కొనసాగిస్తుందన్నారు. స్వయం సమృద్ధి, దిగుమతుల తగ్గింపు, దేశీయ ఉత్పత్తి వృద్ధికి ప్రాధాన్యమిస్తూ ఆత్మ నిర్భర్ భారత్ అవకాశాల అంతరంగాన్ని సృష్టిస్తుందన్నారు.

కరీంనగర్ డైరీ చైర్మన్, స్వదేశీ మేళా కన్వీనర్ చెల్మెడ రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మేళా స్థానిక పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో , చేతితో తయారు చేసిన అద్భుతమైన వస్తువులు మొదలుకొని, తాజా సాంకేతిక ఆవిష్కరణల వరకు. విస్తృతమైన స్వదేశీ ఉత్పత్తులను మేళాలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. సెమినార్ సభ అధ్యక్షులు , రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా సంఘ చాలక్ సి. ఎ. నిరంజనాచారి, వి హెచ్ పి ప్రాంత టోలి సభ్యులు ఊట్కూరి రాధాకృష్ణా రెడ్డి మాట్లాడారు.

మధ్యాహ్నం జరిగిన మెడికల్, ఫార్మసి, నర్సింగ్ విద్యార్థుల సెమినార్ కార్యక్రమానికి అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు మామిడి గిరిధర్ హాజరై మాట్లాడారు. భారతదేశ వైద్య వృత్తి గొప్పదనాన్ని వివరించారు. అనుసరించాల్సిన విధానాలను, సూచనలను విద్యార్థులకు తెలియజేశారు. సాయంత్రం వేళ ప్రోగ్రాంలో భాగంగా ప్రముఖ వైద్యులచే సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ మానస ఆధ్వర్యంలో చేపట్టారు.

# ముదిరాజ్ ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 13:** ముదిరాజ్ కులస్తుల అభివృద్ధి కి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టు బడి ఉందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఎల్లారెడ్డి పేట మండలం లోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనాన్ని ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజు ల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. సంఘాన్ని బలోపేతం చేయుటకు గ్రామ ముదిరాజు లు సంఘటితంగా కృషి చేయడం, ప్రభుత్వం నిధులు ఆశించకుండా ప్రతి సభ్యుడు స్వంతంగా డబ్బు ఇచ్చి సంఘం భవనాన్ని గొప్పగా నిర్మించుకోవడం అభినంద నియమన్నారు. తమ ప్రభుత్వం బీసీ కులాల కోసం రిజర్వేషన్లు 42 శాతం తీసుకు రావడానికి అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెడతామన్నారు. ఈనెల 16 నుండి 28 వరకు కుల గణన సర్వేలో పాల్గొనని మళ్లీ నమోదు చేసుకొని వారి వివరాలను నమోదు చేసుకోవాలని ప్రభుత్వ విప్ కోరారు. చెరువుల అభివృద్ధిలో ముదిరాజు లకు ప్రత్యేక స్థానం కేటాయించామన్నారు. ప్రభుత్వ పరంగా ముదిరాజుల వృత్తి రీత్యా వారికి అవసరమయిన పరికరాలను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేర బేగం గౌస్,వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి , జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు చొప్పరి రామ చంద్రం , జిల్లా ముదిరాజు సంఘం అధ్యక్షుడు చొక్కా రాము, జిల్లా బీసీ సెల్ డైరెక్టర్ వెంకటస్వామి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, డైరెక్టర్ మెండే శ్రీనివాస్ నాయకులు డాక్టర్ దేవేందర్ పిట్టల భూమేష్, రాజకుమార్, రమేష్ , పిట్ల రాంగోపాల్ రావు, శ్రీనివాసరావు,రమేష్ బాబు ,భీమయ్య సత్తయ్య, దండు శ్రీనివాస్ రాజయ్య, రవి, సాయికుమార్ సంఘం సభ్యులు పలు పార్టీల నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఈనెల 20 న ఇందిరాపార్క్ వద్ద ధర్నా

**...సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ**



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 13:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 20 న సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య పార్క్ నుంచి ఇందిరా పార్క్ వరకు ప్రదర్శన చేపట్టి మహా ధర్నాను నిర్వహిస్తున్నామని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు న్యూడెమోక్రసీ కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన గోడ ప్రతులను గురువారం ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలను నెర వేర్చడంలో విఫలం చెందుతుందని ఆరోపించారు. రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ గా అయిదు వందలు ఇవ్వకుండా సన్నాలకు మాత్రమే ఇవ్వడం సరైంది కాదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే రేషన్ కార్డుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నేటికీ కలగానే మిగిలిపోయిందని విమర్శించారు. ప్రజలను రైతులు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడవయ్య ఉపాధ్యక్షుడు చిరబోయిన రాజయ్య ఇఫ్టూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పద్మ సుదర్శన్ గడ్డం నాగరాజు పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు మారుజోడు సిద్దేశ్వర్ నాయకులు చిరబోయిన కొమురయ్య చింతకింది సత్యనారాయణ వంగాల మధుసూదన్ రెడ్డి బుడిగె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజలింగం పేట బంజారాల మేరమ్మై యాడి, సంతు సేవా లాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 13:** జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని రాజలింగం పేట రత్నాల పల్లె గ్రామాల బంజారా ప్రజలు ఘనంగా మెరా మాయాడి సంతు సేవా లాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు . ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈ దేవాలయం రాజలింగం పేట గ్రామంలో నిర్మించుకోవడం ఎంతో సంబరంగా గర్వకారణం గా ఉందని అదే విధంగా బంజారా దేవతలు ఎంతో మహిమలు గల వారిని తెలియజేశారు . ఈ కార్యక్రమానికి గ్రామంలోని బంజారాల కుటుంబాలు హాజరై ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అదే విధంగా గ్రామంలోని బంజారా పెద్ద మనుషులు గుగులోతు పెద్ద గంగారాం, లక్ష్మీ రాజం, అమృత లాల్ ,సీతారాం తదితరులు పాల్గొన్నారు.